# మీడియాస్కాన్

## పత్రికలపై పరిశీలనా నేత్రం




డా. నాగసూరి వేణుగోపాల్
పి.హెచ్.డి. (జర్నలిజం)

# మీడియాస్కాన్

## పత్రికలపై పరిశీలనా నేత్రం

డాక్టర్ నాగసూరి వేణుగోపాల్


ప్రథమ ముద్రణ : **ఏప్రిల్, 2011**

ప్రతులు : **1000**

వెల : 150/-

ముఖచిత్రం : **మోహన్**

ప్రతులకు :

**ఎన్.కె. పబ్లికేషన్స్,**

24-8-1, విజయనగరం-535001.

ఫోన్ : 094403 43479



**నాగసూరి వేణుగోపాల్**

బి-517, విల్లా హైట్స్, బ్రాహ్మణవాడి, బేగంపేట,

హైదరాబాద్ - 500 016.

ఫోన్ : 094407 32392;

email : nagasurivenugopal@yahoo.co.in


మరియు

**అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలలో**

# వరుసక్రమం


1. తెలుగు మీడియాలో బ్లాగ్స్ —— 1
2. మీడియాలో చంద్రయానం —— 4
3. తెలుగుమీద దృష్టి, పరిశోధన లేని మీడియా —— 7
4. ముందున్నదా ముసళ్ళ పండగ? —— 10
5. 'పత్రికల్లో మొగ్గ' ఎలా బోధపడుతుంది? —— 13
6. మీడియా దాగుడుమూతలు —— 16
7. ప్రజా సంపాదకీయాలు రావాలి —— 19
8. పత్రికల విశ్వసనీయత ఎందుకు ప్రశ్నార్థకం? —— 22
9. పెద్ద పత్రికలు సమాంతర కోణం ఇచ్చిన వేళ —— 25
10. ముందు ముందు... మరిన్ని మీడియా పోరాటాలు... —— 28
11. పత్రికలన్నీ భ్రష్టుపట్టిపోయాయా? —— 31
12. సత్యాసత్యాల విషయంలో మీడియా దోహదం —— 34
13. సంక్రాంతికి సామాజిక, తార్కిక కోణాలు —— 37
14. వెలుగురేఖ విజ్ఞానవీచిక —— 40
15. పత్రికల బరువు తగ్గుతున్న వేళ... —— 43
16. కొరవడిన భాషాదృష్టి —— 46
17. పత్రికారాజముల వీరంగాలు —— 49
18. ఎన్నికలంటే యుద్ధాలు కాదు —— 52
19. విభిన్నమైన ప్రచార వ్యూహం —— 55
20. ఒక కందుకూరి, ఒక తాపీ, ఒక నార్ల —— 58
21. ప్రణాళిక, పరిశోధన, పరిశ్రమ, కంటికింపు, ప్రయోజనం —— 61
22. మీడియాపై కోపం ఎందుకు? —— 64
23. పార్టీ అభ్యర్థులుగా పత్రికాధిపతులు —— 67
24. ఎన్నికల ఆంక్షలలో వ్యత్యాసమెందుకు? —— 70
25. పత్రికల రాజకీయాలు —— 73
26. మీడియా గొంగళికి అవినీతి —— 76

27. సాహిత్యాన్ని పెద్దగా ఇస్తున్న చిన్న పత్రికలు — 79
28. అశ్లీలపు బాటలో తెలుగు పత్రికలు — 82
29. గల్లంతయిన మీడియా దేవతా వస్త్రాలు — 85
30. ఏకపక్ష మీడియాకు విషమపరీక్షే — 88
31. ఆలోచనాపరులను ఆకర్షించాలి — 91
32. ఎంతగొప్పగా బతికిందని ముఖ్యం — 93
33. కాంగ్రెస్‌కు ఈనాడు జయహో — 96
34. సాహిత్య సంచికగా నవ్య ప్రయోగం — 99
35. ఇరాన్‌లో వార్తావిప్లవం — 102
36. ఈనాడు రామోజీకి చివరికి మిగిలేది? — 105
37. పందిరి వారి సుభాషి పత్రిక — 108
38. రీడర్స్ ఎడిటర్ వ్యవస్థ ప్రయోజనకరమే — 113
39. సాక్షి టీవీ తెలుగువారి మనస్సాక్షి కాదా? — 116
40. ఇన్‌బాక్స్ జర్నలిజం కాలమిది — 120
41. పోలికలు బాబోయ్... పోలికలు — 123
42. న్యూస్ చానల్‌లో సంపాదకీయమా ? — 126
43. చిరంజీవి రాజకీయ సినిమా — 129
44. జెండాలు పీకేయడం, పాతేయడం... — 132
45. ప్రజలకోసం పని చేయాలి — 136
46. భాషకు మీడియా దోహదపడవచ్చు — 139
47. నమూనా మారుతోంది.... — 142
48. సమాంతర వాదాలకు వేదిక — 145
49. సమాచార హక్కు చట్టం పరిధిలో మీడియా — 148
50. మారుతున్న రూపురేఖలు — 151
51. వార్తలు అమ్మబడును — 154
52. వత్తిళ్ళ వలయంలో పాత్రికేయులు — 157
53. ఆదివారం సంచికల తీరుతెన్నులు — 159
54. ప్రజాసాహితి, భూమికల కుటుంబరావు సంచికలు — 162

55. సిసలైన టీవీ జర్నలిస్టులు రావలసిన కాలం —— 165
56. వ్యవసాయ రంగాన్ని పట్టించుకోని మీడియా —— 168
57. డబ్బులిస్తే వార్తలు ఇస్తాం —— 171
58. పరుగులో మెళకువ ఉండాలి —— 174
59. మీడియాలో గుట్టు బయటపడుతోందా? —— 177
60. ఒకే సంస్థకు రెండు మీడియా వాహికలుంటే... —— 180
61. ఇతర ప్రాంతాల పత్రికల విశేషాలు —— 183
62. విలక్షణమైన 'ఫ్రంట్‌లైన్' దారి —— 186
63. సంచలనాలకు దూరంగా సృజనాత్మక ప్రయోగాలు —— 189
64. మీడియా దృష్టికి నోచుకోని వినూత్న వాదనలు —— 192
65. చానళ్ళలో పత్రికలే పత్రికలు... —— 195
66. ఇటు కేరళ... అటు గుజరాత్... —— 198
67. ఎన్నెన్నో పోకడలు... —— 201
68. భాష మారితే భావం మారుతుందా? —— 204
69. సృజనాత్మకమైన, విభిన్నమైన ప్రయత్నం —— 207
70. రెండు విభిన్న ప్రయత్నాలు —— 210
71. స్వర్ణోత్సవ సందర్భం —— 213
72. ఇవి ఏడు వారాల నగలు కాదు —— 216
73. ఈనాడు బాటలో సాగుతున్న సాక్షి —— 219

**మీడియానాడిపై సమీక్షలు** **222 - 232**

1. ప్రజాభిప్రాయానికి అర్థం - ఎం.ఇ.వి., వార్త —— 222
2. 'నాడీ' పరీక్ష - జి. రామకృష్ణారావు, ఆదివారం ఆంధ్రభూమి —— 224
3. పత్రికలపై పరిశీలనా నేత్రం - అల్లూరి గౌరీలక్ష్మి, తెలుగు విద్యార్థి —— 226
4. మెరుపులు - మరకలు - షేర్‌షా, సాక్షి —— 228
5. చైతన్యవంతం చేస్తున్న వ్యాససంపుటి - విహారి, ఆదివారం ఆంధ్రప్రభ- 229
6. సలహాలా? పాఠాలా? - గోపి, ఈవారం —— 230
7. ఆవేదనాత్మక సమీక్ష - వెన్నెలకంటి రామారావు, నడుస్తున్న చరిత్ర —— 232

**డాక్టర్ నాగసూరి వేణుగోపాల్ రచనలు** **235**

# 1

**అక్టోబర్ 26, 2008**

# తెలుగు మీడియాలో బ్లాగ్స్

'టీవీ చానెళ్ళ వాళ్ళు బొత్తిగా సంయమనం పాటించడం లేదని ఈ మధ్య చాలామంది ఆక్షేపిస్తున్నారు. ఇది దుర్మార్గమైన ఆరోపణ. నిజానికి టీవీవాళ్ళకున్నంత నిగ్రహం ప్రపంచంలో ఇంకెవరికీ లేదు...' అని ఆంధ్రభూమి దినపత్రికలో సాక్షి పేరుతో ఎడిటర్ ఎంవిఆర్ శాస్త్రి వ్యంగ్యంగా రాశారు. ఆ మధ్య నటుడు రవితేజ తమ్ముడు తాగి అర్ధరాత్రి తర్వాత ఒక షాపు సెక్యూరిటీతో గొడవపడ్డారని దాదాపు అన్ని చానళ్ళు చాలా హడావుడి చేశాయి. మరి టీవీ జర్నలిస్టు కరీంకు సంబంధించిన సమాచారం వార్త (కనీసం పాజిటివ్ వార్త)గా ఏ చానలూ ఇవ్వలేదు! మంచిని ఖండించినా, చెడును వెనకేసుకొచ్చినా భరించవచ్చునేమో (ఎందుకంటే నిజం నిలకడ మీద తెలుస్తుంది కనుక) కానీ సమాచారం దాచి పెట్టడం ఎంతమాత్రం తగదు. మూకుమ్మడిగా చానళ్ళు ఈ వార్తను దాచిపెట్టడంలో ఎవరి కారణాలు వారికి ఉండవచ్చు!

ఫలితంగా అన్ని పత్రికలు ఈ వార్తను చాలా ప్రముఖంగా ప్రచురించాయి. ఆంగ్ల పత్రికలు కూడా ఈ సమాచారాన్ని ప్రధానంగా పరిగణించడమే కాదు, చానళ్ళ తీరుపై వ్యాఖ్యానించాయి కూడా. ఇరవై చానళ్ళుండి కూడా పూర్తి సమాచారం కోసం మరుసటిరోజు పత్రికలు వెలువడేదాకా వేచి ఉండేలా చేశాయి చానళ్ళు! అందుకే ప్రస్తుతం

సమాంతర, ప్రత్యామ్నాయ వేదికల గురించి అన్వేషణ మొదలైంది. చానళ్ళు ఇవ్వకపోయినా, పత్రికలు వెలువడేదాకా అందుబాటులో ఉండే వార్తా సాధనం బ్లాగ్! మీడియా అనేది సేవగా కాకుండా కోట్లాది రూపాయల వాణిజ్యంగా మారిపోయినపుడు కొన్ని సందర్భాలలో మీడియా బలవంతంగా మూగనోము పడుతుంది. నారాయణ కళాశాల గోడ పడిన విషయం పట్ల పత్రికలు, చానళ్ళు ఎలా వ్యవహరించాయో మనకింకా గుర్తుంది. ఇపుడు కరీం వార్త పట్ల టీవీ చానళ్ళ వాలకం! ఇటువంటి సందర్భాలలో బ్లాగ్స్ ఎంతో దోహదపడతాయి.

తెలుగునాట బ్లాగ్స్ ఇపుడు బాగా ప్రాచుర్యంలో ఉన్నాయి. కంప్యూటర్, నెట్ వినియోగించే పాత్రికేయులకు, మీడియా మీద ఆసక్తి ఉన్నవాళ్ళకు నెట్‌లో రకరకాల బ్లాగ్స్ అందుబాటులో ఉన్నాయి. ఎపి మీడియా ట్రూత్, తెలుగుటీవీ న్యూస్, అబౌట్ తెలుగు మీడియా... ఇలా రకరకాల పేర్లతో. అయితే ఈ బ్లాగ్స్ సంచలనం తెలుగునాట మొదలైంది 2006 అక్టోబర్ 26న. అంటే ఔటర్ రింగ్ రోడ్ గురించి వార్తలు తొలిపేజీల నిండా ఆక్రమించిన రోజులు. మార్గదర్శి వార్తల నేపథ్యంలో పత్రికాస్వేచ్ఛ విస్తృతంగా చర్చింపబడేందుకు కేవలం పది పదిహేను రోజులు ముందు! అది ఏపీ మీడియా బ్లాగ్‌స్పాట్ డాట్ కామ్‌లో తొలి విషయం పోస్ట్ చేయబడిన రోజు. వేరే ఆధారం లేదు కనుక దీనినే తెలుగు మీడియాకు సంబంధించిన అర్థవంతమైన తొలి బ్లాగ్ పుట్టినరోజుగా పరిగణించాలి. కేవలం ఆరునెలల 20 రోజులు మాత్రమే ఈ బ్లాగ్ నడిచింది. దాదాపు వందకు పైచిలుకు (107) అంశాలను చర్చకు పెట్టింది. ఇందులో ఎంతోమంది పాల్గొన్నారు. చాలా సహేతుకంగా, అర్థవంతంగా, బాధ్యతాయుతంగా ఈ బ్లాగ్ సాగింది. ఇప్పటికీ ఇది నెట్‌లో అందుబాటులో ఉంది. 2007 మే 14న ఈ బ్లాగ్ ముగిసిందని సులువుగా తెలుస్తోంది. వాస్తవానికి పూర్తి సమాచారం (శ్రమ లేకుండా) ఉంది కనుక దీని ఆధారంగా ఎవరైనా ఒక పరిశోధన చేయాల్సిన అవసరం ఎంతో ఉంది.

అదే సమయంలో ఆ తర్వాత మీడియా బ్లాగ్స్ పరిణామం చూస్తే చాలా విషాదం మిగులుతుంది. స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, సమానత్వం, చారిత్రక దృక్పథం, బాధ్యత, హుందాతనం, సంస్కారం, కళాదృష్టి వంటి అంశాలను బల్లగుద్ది చెప్పే పత్రికారంగం లేదా మీడియా (అంటే పాత్రికేయులు) వెనుక ఇంతటి వికృతమైన ఆలోచనలున్నాయా అని కూడా సందేహం వస్తుంది. ఇది కేవలం తెలుగు మీడియా బ్లాగ్స్‌కే కాకుండా ఇతర భాషలకు కూడా వర్తిస్తుంది. ఒక మహిళా ఆంగ్ల జర్నలిస్టు గురించి బొంబాయి బ్లాగ్‌లో

# 4

నవంబర్ 16, 2008

# ముందున్నదా ముసళ్ళ పండగ?

'క్రిస్టియన్ సైన్స్ మానిటర్ పత్రిక వచ్చే ఏప్రిల్ నుంచి ప్రచురణ ఆపి, దినపత్రిక కాస్త వారపత్రికగా మారుతోంది. అలాగే నిత్యం ఇంటర్నెట్‌లో దర్శనమిచ్చే పత్రికగా పరిణమిస్తుంది'. అక్టోబరు నెల చివరిలో ఈ సమాచారం ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశం అయ్యింది. ఇది పత్రికల నిర్వహణలోని కష్టనష్టాలు ఏ స్థాయిలో ఉన్నాయో తెలియజేయడమే కాక, ముందు ముందు మరిన్ని పత్రికలు ఈ దారిలో సాగుతాయనే భావనకు ఆస్కారం కల్గిస్తోంది. వందేళ్ళ క్రితం చర్చిఫాదర్ మేరీ బేకర్ ఎడ్డి (Mary Baker Eddy) ఈ పత్రికను స్థాపించారు. ఇంతకాలం చర్చి నష్టాలను భరిస్తూ వచ్చేది.

నిజానికి 'క్రిస్టియన్ సైన్స్ మానిటర్' అనే సైన్స్ దినపత్రిక పేరు తెలుగువాళ్ళకు కొత్తకాదు. మూడు దశాబ్దాల క్రితం 'హిందూ' ఆదివారం పూట వార్తలు కాకుండా సమీక్షా సమాచారం లేదా విశ్లేషణలు ప్రచురించేది. ఆ కాలంలో ఆదివారం అనుబంధంలో 'సైన్స్ అండ్ చిల్డ్రన్' అని ఒక పేజీ అంశాలు ప్రచురించేది. ఈ పేజీ అంతా 'క్రిస్టియన్ సైన్స్ మానిటర్' నుంచి స్వీకరించేది. ఇప్పుడు ఈ 'క్రిస్టియన్ సైన్స్ మానిటర్' అచ్చు పత్రిక మూతబడటం ఒక విషాదమే! ఒక ప్రత్యేక అంశం ఆధారంగా అది కూడా సైన్స్ విషయాలతో వెలువడే పత్రిక మూతబడటం బాధాకరమే! ప్రపంచ వ్యాప్తంగా రచయితలు

ఈ పత్రికలో రాయడం, అలాగే ఈ పత్రికకు ఏడుసార్లు పులిట్జర్ బహుమతులు రావడం విశేషం. పేరుకుపోతున్న నష్టాలకు పరాకాష్టగా 2008 సం. వందేళ్ళ పత్రికను పొట్టన పెట్టుకుంటోంది.



ఈ వార్త రావడానికి ముందు మరో వార్త ప్రముఖంగా వెలువడింది. తెలుగు పత్రికలకు అది అంత ప్రాధాన్యతా అంశం కాలేదు. సోమవారం రోజు కొన్ని పత్రికలు ప్రచురించడం మానివేశాయని ఆ వార్త. ఒకవైపు అమ్మకాలు తగ్గడం, అలాగే మరోవైపు ప్రకటనలు కూడా తగ్గటంతో పత్రికలు నష్టాలలో కూరుకుపోతున్నాయి. అంతకుమించి ఆరేడునెలల్లో న్యూస్‌ప్రింట్ ఖరీదు 50 శాతం దాకా పెరిగింది. ఫలితంగా పేజీలు తగ్గించడం, ఫీచర్లు కుదించడం, ఉద్యోగాలు తీసివేయడం వంటివి తప్పనిసరి అయ్యింది. The Dispatch, Daily Review, Star Courier, East Valley Tribune వంటి పత్రికలు ఈ బాటలో నడిచాయి. ది న్యూయార్క్ టైమ్స్, వాల్ స్ట్రీట్ జర్నల్ వంటి పెద్ద పత్రికలు కూడా ప్రచురించే పేజీల సంఖ్య తగ్గింది. అలాగే పోటీదారులను కలిసి పనిచేయించ గలుగుతోంది – ఆర్థిక పరిస్థితి. వార్తా పత్రికల పంపిణీ, వార్తలను పంచుకోవడం వంటి విషయాలలో పోటీదారులు కలిసి పనిచేయడం విశేషం. ఈ పోకడ Tribune (చికాగో), Chicago Sun Times, Sun Sentinel, Palm Beech Post వంటి పత్రికలలో గమనించవచ్చు. ప్రపంచవ్యాప్తంగా పత్రికల పరిస్థితి ఇలాగే ఉంది.

మరి దీని ప్రభావం మనకు ఎలా ఉంది? సాక్షి, డెక్కన్ క్రానికల్ పత్రికలు ఇటీవల ప్రకటనల రేట్లు పెంచాయి. పత్రికల కన్నా చానళ్ళ విషయంలో ఇటువంటి వదంతులు మంచి ఊపులో ఉన్నాయి. డెక్కన్ క్రానికల్ పత్రిక కొన్ని తెలుగు వార్తా చానళ్ళు అసలు ప్రారంభం కాకపోవచ్చు అని రాసింది. చానళ్ళు ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. ఎన్‌డిటీవీ సాయంత్రం 6 గంటలకు ఆఫీసులో పంచే స్నాక్స్ ఆపివేసిందని ఇటీవల సమాచారం. అలాగే మరో చానల్ నైట్ షిఫ్టు వాళ్ళకే రాత్రి భోజనం, మరుసటి ఉదయం టిఫిన్ ఇస్తూ మిగతా లంచ్ గట్రా ఆపివేశారట. సెల్‌ఫోన్ల వాడకం, కార్యాలయాల నిర్వహణలో కోత విధించారట. మరో అంశం ఏమంటే స్పోర్ట్స్

# 7

డిసెంబర్ 14, 2008

# ప్రజా సంపాదకీయాలు రావాలి

"చివరకు అసలైన ప్రజాసమస్యలను ఎన్నికల పోరాటం నుంచి తప్పించేయరు కదా? అని అనుమానం వస్తుంది. సంస్కారంలో, తెలివితేటల్లో, ప్రగతిశీలతలో చెప్పుకోదగ్గ స్థాయి ఉన్న ఆంధ్రప్రదేశ్ ప్రజలు మరింత మెరుగయిన రాజకీయానికి అర్హులేమోనని పిస్తుంది" – 'సవాల్ రాజకీయాలు' అంటూ ఆంధ్రజ్యోతి 25 నవంబర్ 2008న రాసిన సంపాదకీయం ముగింపువాక్యాలు ఇవి. ఇటీవల కాలంలో పత్రికలలో, వాటి విశ్లేషణా వ్యాసాలలో సార్వత్రిక సమస్యలు, సామాజిక పార్శ్వం విస్మరించబడి, మొత్తం రాజకీయాంశాలు – తద్వారా పత్రికలు చాలా బలంగా నమ్మే వాదాలు ప్రధానమై పోయాయి. ఇటువంటి పరిస్థితిలో ఒక ముఖ్యమైన అవగాహనను కల్పించే రీతిలో ఆ సంపాదకీయం సాగింది కనుకనే పై వాక్యాలను పేర్కోవడం.

ప్రస్తుతం సాగుతున్న పోకడ సహజమని పత్రికలు భావించవచ్చు. కానీ ఒక్కసారి పరికిస్తే కొన్ని కీలకమైన అంశాలు అసలు చర్చకు రాకుండా విస్మరించబడుతున్నాయని తెలుస్తుంది. ఇంటర్మీడియెట్ విద్యను సెకండరీ విద్యలో విలీనం చేయాలనే అంశం గురించి ఏ పత్రిక అయినా పట్టించుకున్నదా? నిజానికి ఈ అంశం ఎంత కీలకమైందో తల్లిదండ్రులకు తెలుసు. కొఠారి కమిటి నివేదిక అంశాలు ఏమిటి? అప్పటికీ, ఇప్పటికీ ఉన్న సామాజిక మార్పులు ఏమిటి? దేశంలో ఇతర రాష్ట్రాలలో పరిస్థితి ఏమిటి? మూడు,

నాలుగు దశాబ్దాలలో పిల్లల స్థాయిలో ఏ రకమైన మార్పులు వచ్చాయి? ప్రస్తుతం ఈ మార్పులు చేస్తే పర్యవసానాలు ఏ రీతిలో ఉంటాయి?... అనే ఎన్నో పార్శ్వాలున్నాయి. కానీ తెలుగు పత్రికలలో ఎటువంటి చర్చ లేకుండా తేదీలు మారిపోయాయి! ఒక జాతి అవసరంగా పత్రికలు స్పందించడం తగ్గిపోయింది.

నిజానికి ప్రతి విషయానికి యాజమాన్యపు బూచిని చూపి, విమర్శించాలనే ప్రయత్నం కూడా తగదు. ఒక నిర్ణయం వెనుక మంచి చెడ్డలుంటాయి. వాటిని విశ్లేషించాలని ప్రయత్నించినపుడు రెండు పార్శ్వాలు కనబడతాయి. నిజానికి మన పాత్రికేయ మిత్రులకూ, సంపాదకవర్యులకూ కాస్త ఆలోచించే తీరిక లేదేమో అనిపిస్తుంది. పోనీ పత్రికలలో బయటివారు స్వచ్ఛందంగా అభిప్రాయాలు చెప్పే అవకాశాలు ఉంటే వారు ప్రకటించే అవకాశముంది. ప్రస్తుతం మన పత్రికలు అన్నీ కాలమ్స్‌కు రిజర్వ్‌డ్ అయిపోయాయి. ఉత్తరాలకే అవకాశం ఉండటం లేదు. ఇక వ్యాసాలకు వేదిక ఎక్కడ?

ఇటీవల రోడ్‌షోల గురించి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు స్టే ఇచ్చింది. నిజానికి ఈ విషయం గురించి మన పత్రికలు ఎలా స్పందించాయి? ఏ మేరకు స్పందించాయి? రోడ్‌షోలు లేకపోయినా మన రహదారులు వాహనాలు, మనుషులతో జాతరలుగా కనబడుతాయి. ట్రాఫిక్‌జామ్‌ల సమస్య ఎలా ఉందో తెలియంది కాదు. రోడ్లు సగటు పౌరులు ప్రయాణం చేయడానికి అని ఎవరయినా చెప్పగలరు. అంతే కానీ అవి రాజకీయ పార్టీల ప్రచారం కోసం వేశారని ఎవరూ చెప్పజాలరు. అయితే రాజకీయపార్టీల దృష్టికోణం వేరు. ప్రస్తుతం సభలు నిర్వహించడం, జనాలను సమీకరించడం, ఏర్పాట్లు చేయడం కష్టతరం. అందువల్ల మారిన పరిస్థితులలో రోడ్‌షోలు నిర్వహించడం పార్టీలకు తేలిక, అనుకూలం! టీవీ చానళ్ళు ఎలాగూ ఉంటాయి కనుక యాభైమంది, వందమందితో రోడ్‌షో రక్తి కట్టవచ్చు. అందువల్ల రాజకీయ పార్టీలు రోడ్‌షోలపై స్టేను జీర్ణించుకోలేక పోవచ్చు. కానీ ప్రజాభిప్రాయం ఏమిటో గమనించకుండా పత్రికలు సాగిపోవడం తమాషాగా కనబడుతోంది. రోడ్‌షోలు ప్రజలకు సమస్య అని చెప్పడానికి పరిశోధన అవసరం లేదు. పత్రికలు ప్రజల పక్షం అని చెప్పటానికైనా ఇటువంటి విషయాలపై దృష్టి పెట్టాలి.

నవంబరు 25న రోడ్‌షోలను నిషేధిస్తూ హైకోర్టు స్టే విధించింది. సరిగ్గా మరుసటి రోజున 'బిజినెస్ స్టాండర్డ్' మిడిల్ క్లాస్ పాలిటిక్స్ అనే సంపాదకీయం రాసింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ఏరకంగా విభిన్నంగా ఉందో గమనించి ఈ సంపాదకీయ వ్యాఖ్య రాశారు. కులం, మతం వంటి విషయాలు కాకుండా రవాణా, శుభ్రమైన గాలి, శాంతిభద్రతలు, విద్య వంటి అంశాలపై రాజకీయ ప్రచారం సాగుతోందని ఇది మధ్య

# 10

జనవరి 4, 2009

## ముందు ముందు...

## మరిన్ని మీడియా పోరాటాలు...

సంవత్సరం మారిపోతున్నపుడు సంభవించిన పరిణామాలను నెమరేసుకోవడం మామూలే! తెలుగు మీడియాకు సంబంధించి 2008 సంవత్సరం కీలకమైన పరిణామాలకు తెరలేపిన సమయంగా గుర్తుండిపోతుంది. దాదాపు మూడు దశాబ్దాలుగా సాగిన ఈనాడు మార్క్ జర్నలిజానికి చెక్ తయారైంది 2008లోనే! అంతవరకు అటువంటి ప్రయత్నం ఒకటి సంభవించగలదా అని చాలామంది మదనపడ్డారు. నిజానికి పత్రికల ప్రాధాన్యతలు గణనీయంగా మారడం, పరోక్షంగా పార్టీలకు తోడ్పడటం అనేది మరింతగా స్థిరపడటమే కాక పత్రికల ఎజెండాను ప్రజలు కాకుండా పార్టీలూ, ప్రకటనకర్తలూ ఆక్రమిస్తుండటంతో వాస్తవాలు బట్టబయలవుతున్నాయి. ఇంతకుముందు ఎన్నడూ లేని రీతిలో పత్రికలు ప్రారంభం కాకుండానే విమర్శల దాడి పెరగడమనేది సూర్య, సాక్షి విషయాల్లోనే జరిగింది. సాక్షి ముఖ్యమంత్రి కుమారుడి పత్రిక కనుక రాజకీయ ఎజెండా స్పష్టం. అయితే ఇక్కడ పెద్ద పాత్రికేయుల వాదనా విధానం కాస్తంత ఆశ్చర్యం కల్గిస్తుంది. సాక్షి పోకడలను ధైర్యంగా ఎండగట్టే రీతిలో గతంలో పత్రికల తీరును ఎందుకు విమర్శించలేదు అనే సందేహం మనకు కలుగుతుంది. రాజకీయ నాయకుడిని ఖండించినట్టే ఆయన తాలూకు

పత్రికను విమర్శించడం సులువా? ఏది ఏమైనా లోగుట్టు దాగకుండా పెరుమాళ్ళు లేకుండానే బట్టబయలు కావడం మంచి పరిణామమే. దుర్గంధం పెల్లుబుకినా అసలు స్వరూపం వెల్లడికావడం అవసరమే!

మారిన పరిస్థితులలో ఈనాడు, సాక్షి, ఆంధ్రజ్యోతి, సూర్య మధ్య బాహాబాహీ యుద్ధాల తీరు అనేది ప్రజాస్వామ్యపు నాలుగో అంగం, మేధావుల వేదిక అయినటువంటి పత్రికారంగం మీద ఉన్న అపోహలను పటాపంచలు చేసింది. పత్రికల వాదనలు 'సగటు' మనిషి ఆలోచనలకన్నా ఏమాత్రం మెరుగ్గా లేవని ధ్రువపడింది. కాకినాడ సెజ్ భూసేకరణ గురించి ఈనాడు వార్తలతో 2008 ప్రారంభమైంది. ఇందులో ముత్తా గోపాలకృష్ణ పాత్ర ఉండటంతో రెండు రోజులకే ఆంధ్రప్రభ ఎదురుదాడి ప్రారంభించింది. అలాగే టీవీ9 వారి శ్రీసిటి గురించి ఈనాడు రాసింది. 2008 సంవత్సరానికి పత్రికలపోరు అంతరాళం (సైబర్‌స్పేస్) పెన్‌కౌంటర్ ద్వారా చేరింది. ఇక్కడ మనం గమనించాల్సిన విషయాలు మరికొన్ని ఉన్నాయి. నిజానికి ఈనాడుకు సాక్షి మీద పోరాడాలని లేదు, అయితే ముఖ్యమంత్రి మీద కోపం ఉంది. అటువంటి వార్తలను ఈనాడు రాయడంతో సాక్షి 'ఏదినిజం' అంటోంది. అలాగే ఆంధ్రజ్యోతికి సాక్షి మీద పోరాడాలని ఉంది. అయితే సూర్య, ఆంధ్రజ్యోతి మీద పోరాడుతోంది.

దీని తర్వాత విషయం ఊరించిన వార్తా చానళ్ళు అరడజను కాదుకదా, కనీసం ఒకటి కూడా ప్రారంభం కాలేదు. కానీ దాదాపు మూడోవంతు చానళ్ళు ఈ సంవత్సరమే మొదలయ్యాయి అనేది మరో వాస్తవం. కె. రామచంద్రమూర్తి గారి వార్తా చానల్ వస్తోందని 2008 మొదలైంది. తర్వాత చాలా పేర్లు వినబడ్డాయి. కారణాలు తెలియడం లేదుగానీ ప్రారంభం కాలేదు. 2009లో వీటిలో కొన్ని అయినా వస్తాయి. అయినా టీవీ గ్లామర్ తగ్గలేదు. ఫలితంగా ఐ వెంకటరావు, శ్రీరమణ, దేవీప్రియ వంటి ప్రముఖ పత్రికా సంపాదకులు వార్తా చానళ్ళలో అడుగుపెట్టడం ఈ ఏటి విశేషం. అలాగే సాక్షి, ఆంధ్రజ్యోతి పత్రికలు వార్తా చానళ్ళకు ప్రయత్నాలు చేయడం మరోవిశేషం. మీడియా బూమ్ కారణంగా జర్నలిస్టుల వలసలూ, వలసలతోపాటు వారి జీతాలూ చాలా గణనీయంగా పెరిగాయి. అయితే అదే సమయంలో వారి సామర్థ్యాలు, సృజనాత్మక ప్రయోగాలు పెరిగాయనే దాఖలాలు అంతగా లేవు!

ఇక మరోకోణం చూస్తే బాదుగ నేతలనే ఆంధ్రజ్యోతి వార్త చాలా సంచలనం సృష్టించింది. ఆ పత్రికకు జాతీయ స్థాయిలో పేరు రావడానికి దోహదపడింది. దిష్టిబొమ్మ తగలబెట్టడానికి సహకరించారనే నెపంమీద ఎడిటర్ కె. శ్రీనివాస్ అరెస్టు కావడం గమనార్హం. తర్వాత సూర్య బడుగుల పిడికిలి అంటూ ఒక నెలపాటు సమరనాదాలు చేసింది. ఇటువంటి పరిస్థితి మునుపెన్నడూ లేదు. అలాగే సాక్షి ఏసుక్రీస్తు గురించి

# 13

జనవరి 25, 2009

# సంక్రాంతికి సామాజిక, తార్కిక కోణాలు

"భాగ్యనగర వీధులు ఎంత విశాలమో తెలియాలంటే సంక్రాంతి పండుగ రోజుల్లో చూడాలి. నిషేధాజ్ఞలు అమలు చేసినట్టు జనసంచారం బొత్తిగా లేక వీధులన్నీ బావురు మన్నాయి. కిటకిటలాడే జనంతో, బారులు తీరిన వాహనాలతో, వాటి రొదతో కిక్కిరిసిపోయి ఉండే వీధులు – పండుగ నాలుగైదు రోజులూ పిల్లలు క్రికెట్ ఆడుకోవడానికి వీలుగా కనబడటం వింతగా తోస్తుంది. రాజధానిలో సగానికి సగం జనాభా పండక్కని బస్సుల్లోనూ, రైళ్ళలోనూ కోళ్ళ గంపల్లో పిల్లల్లా సర్దుకొని వారి వారి ఊళ్లకు బారులు తీరతారు. ఎందుకని ప్రజలలా పల్లెటూళ్ళకు పరుగులెడతారు?..." అంటూ ప్రారంభమై సాగుతుంది జనవరి 18 ఈనాడు సంపాదకీయం. ఇది సంక్రాంతికి రాసిన సంపాదకీయం కాదుకానీ, సంక్రాంతి పోకడలను గమనించిన తర్వాత రాసిన వ్యాఖ్య. ఇలా ప్రారంభమైన సంపాదకీయం ముగింపు చూడండి –

"రక్తంలో కలగలసిన ఆత్మీయ భావన, గుండెల్లో కెలక వేసే అపరాధ భావన రెండూ కలిసి మనిషిని పల్లెలవైపు పరుగులు తీయిస్తున్నాయంటున్నారు సామాజిక శాస్త్రవేత్తలు. తప్పు జరిగాక... ఏమిసేతురా లింగా అనుకుంటూ తత్వాలు పాడుకోవడం తప్ప ఏం చేస్తాం?"

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Media+Scan**

* * *